


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
శుక్రవారం 17 జనవరి 2025

# నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాల అమలుకు సర్వే షురూ



- అర్హులెవరూ కూడా ఎటువంటి ఆందోళన చెందవద్దు - విడతల వారీగా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుంది
- రామాయణపేట మున్సిపాలిటీ,కట్ర్యాల
- గ్రామంలో సర్వే తీరును పరిశీలిస్తున్న

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మిగతా 5లో

# మెదక్ ఎంపీని కలిసిన గజ్వేల్ నియోజకవర్గ పట్టణ, మండలాల అధ్యక్షులు



మిగతా 6లో

# క్యూఆర్ కోడ్ స్కానర్ తో ఫీడ్ బ్యాక్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : సిపి.అనురాధ






మిగతా 5లో

# జిల్లా సంక్షేమ శాఖ అధికారిగా లక్ష్మీకాంత్ రెడ్డి



మిగతా 5లో

# నాలుగు ప్రతిష్టాత్మక పథకాల అమలుకు సర్వే షురూ

✦ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు: ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారిణి హరి చందన

మిగతా 4లో



# కోర్టు ఆదేశాల ప్రకారం రైతులకు న్యాయం చేయండి



మిగతా 4లో

# ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి : ఎస్ఐ.శ్రీనివాస్




మిగతా 5లో

# కార్యకర్త స్థాయి నుండి మండల అధ్యక్షుడిగా యాధిష్

## పార్టీ బలోపేతానికి కృషి


తుక్కుగూడ ఫ్రీ హెల్త్ క్యాంపు బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మణ్‌కు సన్మానం

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 16): సామాన్య కార్యకర్త స్థాయి నుండి మండల అధ్యక్షుడుగా మండలంలోని డబిల్ గూడ గ్రామానికి చెందిన టి యాధిష్ ఎన్నికైన్నారు. రాజకీయ ప్రస్థనం: 1990 నుండి రాష్ట్రీయ స్వయం సేవక్ సంగ్ లో పనిచేసి, 1993 సంవత్సరంలో ఆర్ఎస్ఎస్ లో ప్రథమ వర్ష పూర్తిచేసి, 1999 సంవత్సరంలో ఉమ్మడి పెండ్యాల గ్రామ బీజేపీ అధ్యక్షునిగా, 2003 సంవత్సరంలో


వికాస్ తీర్థయాత్ర బైక్ ర్యాలీలో


యువ మోర్చా కార్యవర్గం సమావేశంలో మాట్లాడుతూ యాధిష్

బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేసి, 2007 నుండి 2014 వరకు రెండు పర్యాయలు బీజేవైఎం మహేశ్వరం మండల శాఖ అధ్యక్షునిగ పనిచేసి,2014 నుండి 2018 వరకు బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేసి 2018 నుండి 2024 వ సంవత్సరం వరకు బీజేవైఎం రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా పనిచేయడం జరిగింది. పార్టీ అభివృద్ధికి అనేక ఉద్యమలు ,పోరాటలు చేశారు. బీజేపీ జిల్లా పార్టీ మహేశ్వరం మండల శాఖ బిజెపి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన్నట్లు ప్రకటించింది. ఈ సందర్బగా యాధిష్ మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ గ్రామ గ్రామన బలోపేతనికి కృషి చేస్తామని అన్నారు. మండల అధ్యక్షుడి పదవి రావడానికి కారణం అయినా బస్వ పాపయ్య గౌడ్‌కి, మిద్దె సుదర్శన్ రెడ్డికి . ప్రత్యేక


శంషాబాద్‌లో కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా కొవ్వత్తుల ర్యాలీ


నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయాలని ధర్నాలో


ప్రజా సంగ్రామ యాత్రలో బండి సంజయ్‌కు కత్తి బహుకరిస్తున్న యాధిష్

దన్యవాదాలు తెలిపారు.

# బీజేపీ తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షురాలుగా హేమలతరాజుగౌడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 16): భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షురాలుగా తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన బరిగెల హేమల తరాజుగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా పార్టీ ప్రకటించింది. ఈ సందర్భంగా హేమలతరాజుగౌడ్ మాట్లాడుతూ. నా పై ఎంతో నమ్మకంతో పార్టీ ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని పార్టీ అభివృద్ధికై మరింత కష్టపడి పనిచేస్తానని తెలియజేస్తూ. నమ్మకంతో పార్టీ బలోపేతనికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ బాధ్యతను అప్పగించిన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, తుక్కుగూడ మున్సిపల్ మాజీ అధ్యక్షులకు, కౌన్సిలర్లకు,సీనియర్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ రెచ్చిపోతున్న గంజాయి ముఠా : టి.మాధవరెడ్డి


గంజాయి వినియోగంలో యువకులు (ఫైల్)

గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 16) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని వేస్టండ్ కాలనీలో నిర్మానుష్య ప్రాంతాల్లో గంజాయి సేవిస్తున్నారని, దీంతో స్థానిక ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని టి.మాధవరెడ్డి అన్నారు. పెరిగిపోతున్న గంజాయి మాఫీయాపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా యువత ఈ మత్తుకు ఆకర్షితులై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వివరించారు. ఈ సందర్భంగా టి.మాధవరెడ్డి మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వినియోగం, సంబంధిత నేరాలు ఏ సంఘం సామాజిక ఆకృతికి హానికరమని, ఈ సమస్యను పరిష్కరించడానికి తక్షణ చర్య అవసరమన్నారు. అధికారులు, ప్రజల నుంచి చర్యలను ప్రోత్సహించడం ద్వారా అవగాహన పెంచి గంజాయిని నిర్మూళనకు కృషి చేయాలన్నారు. ఈ గంజాయి నేరస్తులపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అప్రమత్తత ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నివారణ వ్యూహాలు, నిఘా వ్యవస్థలను అమలు చేయడానికి పోలీసు వ్యవస్థ కృషి చేయాలన్నారు. గంజాయి నివారణకు పూర్తి స్థాయిలో శ్రమించాలని సూచించారు.

# మాడ్గులలో దివంగత సూధినికి ఘన నివాళులు

- మండల వ్యాప్తంగా తరలివచ్చిన కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు
- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సూధిని భూమికను కొనియాడిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు బికెఆర్





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 16): విలువలతో కూడిన రాజకీయాలు సల్పి మాడ్గులకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన దివంగత సూధిని నేటి తరం యువతకు ఆదర్శప్రాయులని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. శాసనసభ్యులుగా, పార్లమెంట్ సభ్యులుగా, మంత్రిగా, రాజ్యసభ సభ్యులుగా పలుమార్లు చట్టసభలకు ఎన్నికైన ఆయన తనకున్న సత్సంబంధాలతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు జాతీయస్థాయిలో అప్పటి యూపిఏ ప్రభుత్వంలోని అన్ని భాగస్వామ్య పార్టీలను ఒప్పించిన ఘనత జైపాల్‌రెడ్డిదని బికెఆర్ పేర్కొన్నారు. మాడ్గుల మండల కేంద్రంలో మాజీ కేంద్రమంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డుగ్రహిత దివంగత సూధిని జైపాల్‌రెడ్డి 83వ జయంతి కార్యక్రమాన్ని గురువారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాడ్గుల మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి, ఆర్కపల్లి మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా స్థానిక మాడ్గుల- మాల్ ప్రధాన రహదారి పక్కన ఉన్న సూధిని విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి ప్రజలు, పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, మండల కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షులు, బ్రాహ్మణపల్లి సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు, కలకొండ మాజీ సర్పంచ్ గౌర్రె రవీందర్‌రెడ్డి, కిసాన్‌సెల్ మండల ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, నాగిల్ల మాజీ సర్పంచ్ బొజ్జ నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షులు నేనావత్ హరిలాల్‌నాయక్, మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాసాని గోపాల్‌రెడ్డి, సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శరత్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, కల్లు తిరుపతిరెడ్డి, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు అల్వాల వెంకటయ్యగౌడ్, నేనావత్ రాజునాయక్, జడల అంజయ్య, బావండ్లపల్లి నర్సింహ్మా, వెంకటయ్య, కాట్రావత్ సురేష్‌నాయక్,బోదాసు వెంకటయ్య, మసున విష్ణునేత, వడ్డేపల్లి నవీన్‌గౌడ్, ఎర్కలి శివగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాబా, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్‌లతో పాటు మాడ్గుల మాజీ ఎంపిటిసి ముదెంటి దేవయ్యగౌడ్, అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, అవురుపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ బాలమోని వెంకటయ్యగౌడ్, మార్కెట్‌కమిటి డైరెక్టర్లు పల్లె జంగయ్యగౌడ్, జెల్ల రమేష్‌గౌడ్ మహిళా కాంగ్రెస్ మండలాధ్యక్షురాలు విజయరెడ్డి, సూధిని అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎంపీలను కలిసిన చేవెళ్ల బీజేపీ అధ్యక్షులు



చేవెళ్ల, మేజర్ న్యూస్ (జనవరి 16)భారతీయ జనతా పార్టీ చేవెళ్ల మండల అధ్యక్షులుగా నియమితులైన అత్తెల్లి అనంత్ రెడ్డి చేవెళ్ల, మెదక్ ఎంపీలు విశ్వేశ్వర్ రెడ్డి, రఘు నందన్ రావు, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జాల ప్రేమేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్ల ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ బలోపేతానికి నిరంతరం పాటుపడాలని, అందరిని కలుపుకుని పార్టీ కోసం పని చేయాలని వారు అనంత్ రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శర్వాలింగం, మాజీ మండల అధ్యక్షుడు పాండురంగారెడ్డి, నాయకులు, నాయకులు సామ మాణిక్య రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, చంద్రశేఖర్, చాకలి శ్రీనివాస్, శంకర్, గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, విజయసింహారెడ్డి, బాల్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మచందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కొత్తూరులో 'మల్లన్న' 'పోచమ్మ' పట్నాలతో భక్తులు

కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 16): కొమరవెల్లి మల్లన్న బ్రహ్మోత్సవాలలో భాగంగా సంక్రాంతి పర్వదినం తర్వాత వచ్చే మొదటి వారం మల్లన్న స్వామి, పోచమ్మ దేవత 'పట్నాల'తో శివసత్తులు వైభవంగా నిర్వహించారు. గురువారం కందుకూరు మండలంలోని కొత్తూరులో పోచమ్మ దేవాలయం ఆవరణలో వివిధ ఆకారాలలో 'పట్నాలు' వేశారు. శివసత్తులు భక్తులు పట్నం దాటారు. చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉన్నత సేవలు అందించడానికే క్యూ ఆర్ కోడ్ ఎస్సై పరశురాం

మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : ప్రజల సౌకర్యార్థం ప్రజలకు మరిన్ని ఉన్నత సేవలు అందించడం కోసం క్యూ ఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదు దారుల ఫీడ్ బ్యాక్ సేకరణ చేయబడుతుందని స్థానిక ఎస్సై పరశురాం గురువారం రోజున తన కార్యాలయంలో మాట్లాడుతూ తెలిపారు. ఫిర్యాదుదారులు పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు ఇచ్చినప్పుడు వారికి అందుతున్న సేవల గురించి క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఫీడ్ బ్యాక్ ఇచ్చే అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ ముందు భాగాన, రిసెప్షన్ లోను ప్రజలకు విజబుల్ ఉండే విధంగా ఐదు ప్రదేశాలలో అంటించడం జరిగిందన్నారు. తెలంగాణ పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయము తెలుసుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా క్యూఆర్ కోడ్ ను లాంఛనంగా ప్రారంభించడం జరిగింద న్నారు. ఫిర్యాదు దారుల సంబంధించి వారి ఫిర్యాదుల పట్ల సంబంధిత పోలీస్ సిబ్బంది స్పందించిన తీరు , పోలీస్ సిబ్బంది పట్ల ప్రజలు ఏ విధంగా తమ అభిప్రాయం తెలియజేయాలనుకుంటున్నరో అందుకోసం ఏర్పాటు చేయడం జరిగిందే ఈ






క్యూ ఆర్ కోడ్ అని అన్నారు. ఈ క్యూ ఆర్ కోడ్ వలన పోలీసుల గురించి ప్రజల నుండి వారి అభిప్రాయాలను సేకరించడం కోసం ఏర్పాటు చేయబడిందన్నారు. ఫిర్యాదులు/ పిటిషన్ ,ఎఫ్ఐఆర్ /FIR,ఈ చాలన్ ట్రాఫిక్ ఉల్లంఘనలు , పాస్ పోర్ట్ ధ్రువీకరణ వంటి అంశములపై ఫీడ్ బ్యాక్ చేయవచ్చునని అన్నారు. అంశాలపై స్కాన్ చేసి అభిప్రాయాలు తెలియజేయాలన్నారు. రేటింగ్ ఇవ్వవచ్చునని తెలిపారు. మండల ప్రజలు ఈ క్యూ ఆర్ కోడ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజల అభిప్రాయ సేకరణ బట్టి మరిన్ని ఉన్నత సేవలు అందించడానికి అవకాశం ఉంటుందనీ తెలిపారు.

## సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయండి

**- ఈనెల 25వ తేదీన జరిగే బహిరంగ సభ జయప్రదం చేయండి - సదాశివపేట ఆఫీసులో మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ - సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి. ప్రవీణ్ కుమార్**




సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : ప్రజల తరఫున నిరంతరం పోరాడుతున్న సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్నామని ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఈనెల 25వ తేదీన జరిగే భారీ బహిరంగ సభను ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి.ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ మహాసభల సందర్భంగా మహాసభల గోడపత్రికను ఈరోజు సిపిఎం ఆఫీసులో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వి.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జనవరి నెలలో సిపిఎం తెలంగాణ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి పట్టణంలో ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు జరుగుతున్నాయని అన్నారు. ప్రజా పోరాటాల సారథి కార్మిక వర్గ పార్టీ సిపిఎం దేశంలో నీతి నిజాయితీ గల పార్టీ మహాసభల్లో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన అన్నారు. సిపిఎం పార్టీ ఇప్పటికే సంగారెడ్డి జిల్లాలో కార్మిక కర్షక రైతు సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తుంది. పాలకవర్గాల అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుంది అన్నారు. సింగూరు జలాలు జిల్లా ప్రజలకు సాగుకు త్రాగుకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సింగూరు జలాలు సంగారెడ్డి జిల్లా ప్రజల హక్కు అని అన్నారు. సిపిఎం పార్టీ పోరాటాలు నిర్వహిస్తూనే సేవా కార్యక్రమాల్లో కూడా ముందంజలో ఉంది అన్నారు. కరోనా సమయంలో ప్రజలకు నిత్యవసర సరుకులు అందించడంలో ముందు ఉంది అన్నారు. ఈనెల 25 తేదీన జరిగే భారీ బహిరంగ సభలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సదాశివపేట ఏరియా కమిటీ సభ్యులు రమేష్ గౌడ్, భూషణం, యోసబ్, సిపిఎం నాయకులు నాగరాజు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించిన త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం రోజున త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ సిబ్బందితో కలిసి రంగదాంపల్లి గ్రామ చరిత్ర శివారు లారీ అసోసియేషన్ ఆఫీస్ వద్ద లారీ డ్రైవర్లకు యజమానులకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి లారీలు నడపవద్దని సూచించారు. వాహనాలు పెద్దగా ఉంటాయి కాబట్టి ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయవద్దని పార్కింగ్ ప్రదేశంలో మాత్రమే పార్క్ చేయాలని తెలిపారు. లాంగ్ జర్నీ వెళ్లేటప్పుడు తప్పకుండా విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. నిద్రలేమి తనముతో లారీలు నడపవద్దని తెలిపారు. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు.

## కొమురవెల్లి మల్లన్న హుండీ లెక్కింపు



కొమురవెల్లి మేజర్ న్యూస్ : ప్రముఖ శైవక్షేత్రల్లో ఒక్కటైనా సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మల్లన్న స్వామి ఆలయంలో గురువారం కానుకలు, ఒడి బియ్యం హుండీలను లెక్కించారు ఈవో రామాంజనేయులు ఆధ్వర్యంలో ఆలయ మఖమండపంలో లెక్కింపు చేపట్టారు. 33 రోజుల హుండీ ఆదాయం రూ. 73,14,488 నగదు, 134 గ్రాముల మిశ్రమ బంగారం, 009కిలోల 300 గ్రాముల మిశ్రమ వెండి , 10 క్వింటాళ్ల మిశ్రమ బియ్యం, 26 విదేశీ కరెన్సీ నోట్లు లభ్యమయ్యాయి. హుండీ లెక్కింపులో శివ రామ కృష్ణ భజన మండలి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా సహాయ కమీషనర్ చంద్రశేఖర్ , ధర్మకర్తలు కొప్పరపు జయప్రకాష్ రెడ్డి , లింగంపల్లి శ్రీనివాస్, కాయిత మోహన్ రెడ్డి,వల్లాద్రి అంజి రెడ్డి , మామిడాల లక్ష్మి ,ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ సహాయ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్ ,పర్యవేక్షకులు శ్రీ రాములు , సురేందర్ మరియు ఆలయ అర్చకులు , అధికారులు , టీజీబీ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నార్లపూర్ ఉన్నత పాఠశాలలో 2006-07 బ్యాచ్ కు సంబంధించి గురువారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ17 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులం ఒకే వేదికపై కలుసుకోవడం సంతోషంగా ఉందని విద్యార్థి దశలో ఉన్నప్పుడు వారు చేసిన తీపి జ్ఞాపకాలను మరోసారి నెమరు వేసుకున్నారు. తమతోపాటుముగ్గురు విద్యార్థులు అకాల మరణం చెందగా వారి ఆత్మ శాంతి చేకూరాలని పూర్వ విద్యార్థులు మౌనం పాటించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు మేమోటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు నర్సింహ,రవీందర్,దేవేందర్, శ్రీనివాస్, సంజీవ్,నరథ్యం, కటస్వామి,విద్యార్థులురాజేందర్, మల్లేష్, కర్ణాకర్, లక్ష్మి రెడ్డి, వేణు, నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు

**- బండ్ల ఊరేగింపు, గోపాల కాల్వల ఉత్సవాలు : ఆలయ పూజారి ఆత్రేయ శర్మ**





తూప్రాన్:మేజర్ న్యూస్ : తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ శివారులో గల రామప్పగుట్టపై సంక్రాంతి పండుగ సందర్భంగా జరిగిన జాతర ఉత్సవాలు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. జాతరకు వచ్చే జనంతో రామప్పగుట్ట కిటకిటలాడింది. జనంతో గుట్టంత్తా నిండిపోయింది. సాయంత్రం ఇస్లాం పూర్ గ్రామస్తుల ఆధ్వర్యంలో ఎడ్ల బండ్ల ఊరేగింపు పెద్ద ఎత్తున సాగింది. గ్రామం నుంచి గుట్ట వరకు డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా వచ్చి ఆలయాల చుట్టూ ప్రదక్షణగా తిరిగాయి. ఈ సందర్భంగా జాతరకు వచ్చిన జనంకు పప్పు బెల్లం ప్రసాదాలను పంపిణీ చేశారు. జాతర సందర్భంగా గుట్టపైన పిల్లలు ఆడుకునే రంగుల రాట్నం, ఆట వస్తువులు, తినుబండారాల దుకాణాలు మొదలైన ఫుట్ పాత్ దుకాణాలు వెలిశాయి,జాతర ఉత్సవాలలో బాగంగా రెండవ రోజు బుదవారం గోపాల కాల్వల వేడుక, రామలింగేశ్వర స్వామి వారి పల్లకి షావ ఊరేగింపు కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగాయి. ఇస్లాం పూర్ గ్రామస్తులు ఈ వేడుకల్లో పాల్గొని, షావ కు మంగళ హారతులను ఇచ్చారు.

# నాలుగు ప్రతిష్టాత్మక పథకాల అమలుకు సర్వే షురూ

## ✦ అర్హు లందరికీ ప్రభుత్వ పథకాలు: ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారిణి హరి చందన



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....కలెక్టర్ వల్లూరు క్రాంతి తో కలిసి కంది, సంగారెడ్డి లలో ప్రభుత్వ పథకాల సర్వే పరిశీలించిన ప్రత్యేక అధికారిణి .

నాలుగు పథకాలు అసలైన లబ్ధి దారునికి అందించడమే ప్రధాన లక్ష్యం : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి. అర్హులైన ప్రతి ఒక్కరికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు, నూతన రేషన్ కార్డులు అందజేయనున్నట్లు సీనియర్ ఐఏఎస్ అధికారి, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారిణి హరి చందన అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తో కలిసి కంది మండలం ,చిమ్మాపూర్, సంగారెడ్డి పట్టణంలోని బృందావన్ కాలనీలో రైతు భరోసా, ఇందిరా ఆత్మీయ భరోసా నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి వివిధ పథకాల అమలు కోసం చేపట్టిన సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందజేయడం కోసం సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రత్యేక అధికారి తెలిపారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సర్వే తీరును పరిశీలిస్తూ, ఇంట్లో సభ్యులతో మాట్లాడారు. ఇంట్లో ఎంత మంది ఉంటారు? ఏం జీవనం సాగిస్తారు? పొలం ఉందా? ఎన్ని ఎకరాలు ఉంది? వంటి తదితర వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా ప్రత్యేక అధికారిణి హరిచందన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సమగ్ర వివరాలను సేకరించాలని సంబంధిత అధికారులకు, సర్వే బృందాలకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. మొదటి విడత లో ఇండ్లు లేని నిరుపేద ప్రజలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. సర్వే లో ఇలాంటి లోటుపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని లబ్ధిదారుల ఎంపిక గ్రామసభలు వార్డు సభలలో చర్చించి అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సేకరించిన వివరాలను వెంటదివెంట తప్పులు లేకుండా క్రమపద్ధతిలో రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని, తద్వారా డేటా ఎంట్రీ సమయంలో పొరపాట్లకు అవకాశం ఉండదని అన్నారు. అర్హుల జాబితాల రూపకల్పనలో ఏవైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహిస్తున్న బృందాలకు సూచించారు. సర్వేలో ఏమైనా సమస్య వస్తుందా వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు. నేటి నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాలు అసలైన లబ్ధి దారునికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ వేంగంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరిస్తూ సమగ్ర వివరాలను సేకరించాలని, ఆధార్ కార్డు, ప్రజాపాలన దరఖాస్తులు, సామాజిక ఆర్థిక సర్వే వివరాలతో క్షేత్రస్థాయి పరిశీలన వివరాలను సరిచూసుకోవాలని అన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించి





నలా కన్వర్షన్, భూసేకరణ, లే అవుట్, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను సర్వే నెంబర్ల వారీగా పరిశీలించాలని, భూభారతి (ధరణి) పోర్టల్, గూగుల్ మ్యాప్ ల ఆధారంగా వాస్తవ వివరాలను నిర్ధారణ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డిజిటల్ సంతకం ఉన్న పట్టా పాస్ బుక్కులకు సంబంధించి కూడా సదరు భూములలో పంటలు సాగు చేస్తున్నారా లేదా అన్నది క్రాప్ బుకింగ్ వివరాల ఆధారంగా పరిశీలన చేయాలన్నారు. వ్యాపార, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నభూములను ,క్షేత్రస్థాయిలో గుర్తించి పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని, వాటిని సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని సూచించారు. కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన కుటుంబాలను గుర్తించిన సమయంలో, పాత కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు లేకుండా క్షుణ్ణంగా పరిశీలన జరపాలని అన్నారు. రేషన్ కార్డులలో పేర్ల తొలగింపుతో పాటు కొత్త పేర్లను చేర్చడం వంటివి కూడా చేయాల్సి ఉన్నందున దరఖాస్తుదారుని కుటుంబంలోని సభ్యులందరి వివరాలను సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను వేగవంతంగా చేపడుతూ, ఈ నెల 20వ తేదీ నాటికి అన్ని గ్రామాలలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఫీల్డ్ వెరిఫికేషన్ కు వెళ్ళడానికి ముందే ఆయా గ్రామాలలో చాటింపు ద్వారా ప్రజలకు ముందస్తు సమాచారం తెలియజేయాలని అన్నారు. క్షేత్ర స్థాయి పరిశీలన బృందాల పనితీరును మండల స్థాయిలో తహసీల్దార్లు, డివిజన్ స్థాయిలో ఆర్డీఓలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓరవీందర్ రెడ్డి , తహసీల్దార్ విజయలక్ష్మి , ఎంపీడీఓ శ్రీనివాస్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఆదేశాల ప్రకారం రైతులకు న్యాయం చేయండి

**లైఫ్ స్టైల్ ప్రాజెక్ట్ వారితో అక్కడి రైతులకు ఇబ్బందులు - తమ భూమి లోకి వెళ్లకుండా రైతులను అడ్డగింపు - గతంలో రైతులపై బైండోవర్ కేసులు**



కొండాపూర్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మునిదేవుని పల్లి గ్రామ రెవెన్యూ శివారులోని సర్వే నంబర్ 95 నుండి 125 వరకు సుమారు 25 ఎకరాల పట్టా భూములు ఉన్నాయి ఈ సర్వే నంబర్లలో లైఫ్ స్టైల్ ప్రాజెక్ట్ పేరుతో సుమారు 100 ఎకరాల భూమిని 2019లో లైఫ్ స్టైల్ ప్రాజెక్ట్ వారు కొనుగోలు చేశారు . ఇదే సర్వే నంబర్లలో పి లక్ష్మారెడ్డి తోపాటు ఇతర రైతులకు భూములు ఉన్నాయి లైఫ్ స్టైల్ ప్రాజెక్ట్ వారు చుట్టూ ప్రహరీ నిర్మించి అందులో భూములు ఉన్న రైతులను రానీయకుండా బౌన్సర్లని పెట్టి ఇబ్బందులకు గురి చేశారు. రైతులు గతంలో కలెక్టర్ కు . జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తే రెవెన్యూ అధికారులు సమస్య పరిష్కరించడానికి వెళితే రెవెన్యూ అధికారులను మీడియా ప్రతినిధులను కూడా లోపలికి అనుమతించలేరు రైతులు లక్ష్మారెడ్డి తో పాటు ఇతర రైతులు సర్వేకు దరఖాస్తు చేసి తమ భూముల హద్దు బందులు నిర్ణయించి ఇవ్వాలని గతంలో కోరిన లైఫ్ స్టైల్ ప్రాజెక్ట్ వారు భూమిని కొలువనీయకుండా అడ్డుకున్న సందర్భాలు ఉన్నాయని రైతు లక్ష్మారెడ్డి తెలిపారు. తమ భూములకు హద్దు బంధువులు నిర్ణయించి తమకు న్యాయం చేయాలని కోర్టును ఆశ్రయించరు. గురువారం ఆ ర్డి ఓ సర్వేయర్ రాజు ఆధ్వర్యంలో లక్ష్మారెడ్డి మరియు ఇతర రైతుల భూముల సర్వేను ప్రారంభించారు. రైతు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కోర్టు ఆదేశాల మేరకు అధికారులు మా భూములను సర్వే చేసి కబ్జా ఇప్పించాలని కోరారు.

# సాగు భూములను పరిశీలించిన అధికారులు



మద్దూరు/మేజర్ న్యూస్: రైతు భరోసా పథకానికి అనువైన సాగు భూములను గురువారం అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారిని టి రాధిక మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రైతు భరోసా పథకానికి అనువైన సాగు భూములను పరిశీలించినట్లు తెలిపారు. గ్రామాలలో కాలనీ గా మారిన భూములు రియల్ ఎస్టేట్ మైనింగ్ పరిశ్రమలు ఉన్న భూములను రాళ్లు రప్పలు కొండలుగా ఉన్న భూములను సాగుకు అనుకూలం కాని భూములను పరిశీలిస్తున్నట్టు తెలిపారు. ఈనెల 20 వరకు ఈ పరిశీలన కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దూరు తహసిల్దార్ ఏజ్ రహీం, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, ఆర్ రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజు, అఖిల్, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



మద్దూరు/మేజర్ న్యూస్: ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని మద్దూర్ ఏఎస్ఐ నర్ర విజయ్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని గాగిలాపూర్ వల్లంపట్ల గ్రామాల మధ్య జెల్లా గూడెం చౌరస్తాలో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని టాపిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. మానవ తప్పిదాల వల్లనే అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది జనార్ధన్ కానిస్టేబుల్లు వివిధ గ్రామాల ప్రజలు వాహనదారులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష



రామాయంపేట మేజర్ న్యూస్ : నస్కల్ రోడ్డు నిర్మాణ కొరకై ఆరవ రోజు రిలే నిరాహార దీక్షలో భాగంగా గురువారం గ్రామ మహిళలు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నస్కల్, నందగోకుల్,రాంపూర్,నగరం, గ్రామాలకు గత రెండు సంవత్సరాల నుండి రోడ్డు బాగోలేక కంకర తేలి ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టించుకునే నాధుడే లేరన్నారు. పిల్లల్ని స్కూలుకు పంపించాలంటే ఆటోలు బస్సులు రావడం లేదన్నారు. గ్రామంలో ఎవరికైనా ఆరోగ్యపరమైన సమస్యలు వస్తే రోడ్డు బాగోలేక నరకయాతన అనుభవిస్తున్నామన్నారు.ఇకనైనా ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే స్పందించి రోడ్డు పనులను ప్రారంభించాలన్నారు.ఇంతకుముందు కాంట్రాక్టర్ కు సహకరిస్తే పనులు ప్రారంభమవుతాయని త్వరతగతిన రోడ్డు పనులు ప్రారంభించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు హేమలత, లక్ష్మి, తీగలలింగమ్మ, నాగరాణి, కిష్టవ్వ,రేణుక,మంగలి నర్సింలు,స్వామి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాల అమలుకు సర్వే షురూ

**- అర్హులెవరూ కూడా ఎటువంటి ఆందోళన చెందవద్దు - విడతల వారీగా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుంది**

**- రామాయణపేట మున్సిపాలిటీ,కట్ర్యాల - గ్రామంలో సర్వే తీరును పరిశీలిస్తున్న : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లుకు లబ్ధిదారుల ఎంపికనాలుగు ప్రతిష్ఠాత్మక పథకాల అమలుకు సర్వే ప్రారంభం అయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం మెదక్ జిల్లా రామాయంపేటలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు రామాయంపేట మండలం కాట్రయల గ్రామంలో, మున్సిపాలిటీ పరిధిలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లుకు విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సర్వే తీరును పరిశీలిస్తూ, ఇంట్లో సభ్యులతో మాట్లాడారు. ఇంట్లో ఎంత మంది ఉంటారు? ఏం జీవనం సాగిస్తారు? పొలం ఉందా? ఎన్ని ఎకరాలు ఉంది? వంటి తదితర వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే దిశగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు. లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీకి నిరుపేదల గుర్తింపుకు సర్వే ప్రక్రియలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా పర్యవేక్షణకు అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించగా, విచారణా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను సేకరిస్తున్నాయని ఆయన వివరించారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్ అభినందించారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొరకు తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేస్తున్నట్లు తెలిపారు. సర్వేలో ఏమైనా సమస్య వస్తుందా వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు. 16 నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది



వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కాకపోతే విడతల వారీగా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందన్నారు. అర్హులెవరూ కూడా ఎటువంటి ఆందోళన చెందవద్దన్నారు.అయోమయానికి గురికాకుండా తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా పారదర్శకంగా.. అత్యంత జాగ్రత్తగా నిర్దేశిత గడువు లోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట రామాయంపేట ప్రత్యేక అధికారి ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాస్, రామాయంపేట తాసిల్దార్ రజని, , మండల అభివృద్ధి అధికారి , ఆయా మండలాల, గ్రామాల, ఎంపీఓలు, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్ లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్యూఆర్ కోడ్ స్కానర్ తో ఫీడ్ బ్యాక్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి సిపి.అనురాధ




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: తెలంగాణ పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయము తెలుసుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తయారుచేసిన క్యూఆర్ కోడ్ ను లాంఛనంగా ప్రారంభించడం జరిగిందనీ సిపి అనురాధ గురువారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ యందు, సర్కిల్ కార్యాలయాలు, ఏసిపి ఆఫీసులు, పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు



దారుల సంబంధించి వారి ఫిర్యాదుల పట్ల సంబంధిత పోలీస్ సిబ్బంది స్పందించిన తీరు , పోలీస్ సిబ్బంది పట్ల ప్రజలు ఏ విధంగా తమ అ బి. ( ఎా య ం ం తెలియజేయడానికే క్యూఆర్ కోడ్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పోలీసుల గురించి ప్రజల నుండి వారి అభిప్రాయాలను సేకరించడం కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ద ఫిర్యాదులు/ పిటిషన్ ,ఎఫ్ఐఆర్ /FIR, ఈ చాలన్ ట్రాఫిక్ ఉల్లంఘనలు ,పాస్ పోర్ట్ ధ్రువీకరణ, ఇతర అంశములు ప్రజలు వారి అభిప్రాయాలు ఫీడ్ బ్యాక్ తెలియజేస్తాయని అన్నారు. స్కాన్ చేసి అభిప్రాయాలు తెలియజేయాలన్నారు. జిల్లా ప్రజలు ఈ క్యూఆర్ కోడ కోడ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజల అభిప్రాయ సేకరణ బట్టి మరిన్ని ఉన్నత సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి : ఎస్ఐ.శ్రీనివాస్




కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొడకాండ్ల గ్రామంలో గురువారం ప్రసాద్ సీడ్స్ కంపెనీ కార్మికులకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్ఐ. శ్రీనివాస్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడుపుట నేరమని తెలిపారు.త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని,వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొనడం జరిగింది.

## విజేతలకు బహుమతులు బహుకరణ

**- పాల్గొన్న సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలం వెల్టూర్ గ్రామంలో స్వర్గీయ పబ్బతి నరసింహ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పబ్బతి రత్నాకర్ రెడ్డి పిఏసిఎస్ ఛైర్మెన్ వారి కుటుంబ సభ్యుల తరుపున క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నీ లో 8 జట్లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఈ రోజు జరిగిన ఫైనల్లో కమండోస్ లెవెన్ విజేత గా నిలిచింది, రన్నర్ గా రైజింగ్ టైటాన్స్ నిలిచింది. ఈ టోర్నీకి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరై ఇరు జట్ల కెప్టెన్లు రాకేష్ , జ్ఞానేశ్వర్ మరియు క్రిడాకారులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొంట యాదమ్మ క్రిష్ణ తాజా మాజీ ఎంపీపీ, పెద్దగోల్ల ఆంజనేయులు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు , టీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు గడిల సుధీర్ రెడ్డి, సుదర్శన్ మాజీ సర్పంచ్ , మాణిక్ రెడ్డి ముబారాక్ పూర్ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సయ్యద్ చోటు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొల్ల నవీన్, పంచాయతీ కార్యదర్శి అనిల్, గ్రామ నాయకులు సురేందర్ రెడ్డి,సురేష్, శేఖర్ గౌడ్,సతీష్ గౌడ్, శ్రీకాంత్,ప్రవీణ్,మల్లేశం , ఫయ్యాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సంక్షేమ శాఖ అధికారిగా లక్ష్మికాంత్ రెడ్డి



సిద్ధిపేట ప్రతినిధి , మేజర్ న్యూస్ : జిల్లా సంక్షేమ అధికారిగా గురువారం రోజున బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీకాంత్ రెడ్డి జిల్లా కలెక్టర్ మను చౌదరి నీ తన చాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. హన్మకొండ జిల్లాలోని జిల్లా సంక్షేమ శాఖ లో సూపరింటెండెంట్ గా పనిచేసి పదోన్నతి మీద జిల్లాకు విచ్చేశారు. ఇదివరకు డీడబ్ల్యూవో(పూర్తి అదనపు బాధ్యతల)గా విధులు నిర్వహించిన శారదా సిద్దిపేట సిడిపిఓ గా తన స్వీయ బాధ్యతలు చేపట్టారు.

## జాతీయ మాల మహానాడు

**తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా - కార్యవర్గ సభ్యులుగా కాల్వ నరేష్**

దుబ్బాకఆర్సీ. సూర్య మేజర్ న్యూస్: జాతీయ మాల మహానాడు పిలుపుమేరకు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ తెలంగాణ రాష్ట్ర పొలిట్ బ్యూరో చైర్మన్ ర్యాకము శ్రీరాములు దుబ్బాక అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కాల్వ లింగం ఆధ్వర్యంలో గురువారం స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మాల సోదరుల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర కార్యవర్గ ము దుబ్బాక పట్టణానికి చెందిన కాల్వ నరేష్ ను తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కార్యవర్గ సభ్యులుగా ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. దళిత జాతి అభ్యుదయ కోసం అహర్నిశలు కృషి చేస్తానని నాకు ఇచ్చినటువంటి పదవిని సద్వినియోగపరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు ఆస ముత్యం ఆస స్వామి బావాజీ రమేష్ ఆస రాజశేఖర్ బిపేట ప్రభాకర్ అస బక్కులు బావాజీ శ్రీనివాస్ లచ్చపేట నర్సింలు పల్నాటి రాజు మాడుగుల రాజు గడ్డ మీది నవీన్ కుమార్ కాల్వ రఘు. అయిత స్వామి చింతల రాజు అంబేద్కర్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించిన కాంగ్రెస్ నాయకులు

కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని రంగంపేటలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న ఆర్పిఎల్ సీజన్ 4 ఫైనల్ మ్యాచ్ లో హెూరాహెూరీ పోరులో ఉసికె రాజు బండి వెంకటరాజు రెండు జట్లు హెూరాహెూరి పోరాటంలో బండి వెంకటరాజు జట్టు విన్నర్ గా నిలిచి ఫైనల్ కప్పు సొంతం చేసుకున్నది ఉసికె రాజు టీం వరల్డ్ కప్ సొంతం చేసుకుంది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి జిల్లా గ్రంధాల సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసినీ రెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ హాజరై అట్టి కార్యక్రమంలో పాల్గొని విజేతగా నిలిచిన జట్టు సభ్యులకు షీల్డ్ తో పాటు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో విన్నర్ ప్రైస్ మనీ 20000 రన్నర్ ప్రైజ్ మనీ విన్నర్ కి 10000 రూపాయలను నగదు రూపకంగా కాంగ్రెస్ పార్టీ కాంసెన్సీ నాయకులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ ద్వారా రెండు జట్లకుకు ప్రైజ్ మనీ అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి మెదక్ జిల్లాఅధ్యక్షులు ఆంజనేయులు సుహాసినిరెడ్డి మాట్లాడుతూ యువకులు క్రీడల పట్ల మక్కువ పెంచుకొని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రీడల పట్ల ప్రతి ఒక్కరు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని వారికి సూచన చేయడం జరిగింది ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి రంగంపేటకి మినీ ప్లే గ్రౌండ్ను మంజూరు ఇప్పిస్తానని రాజిరెడ్డి సహకారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో రెండేళ్లలో మినీ స్టేడియం నిర్మించుకుందామని హామీ ఇవ్వడం ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారిమల్లేశం గౌడ్ రంగంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్ . రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండా కృష్ణ మాజీ విద్యా కమిటీ చైర్మన్ కొమ్ముల రవీందర్



గౌడ్ పి ఎస్ సి డైరెక్టర్ దుర్గేష్ గౌడ్ రమేష్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి వెంకట్ గౌడ్ వంజరి రాజు యాద గౌడ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అల్లి చందు ఆనంద్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యంగారి గోవర్ధన్ మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మధు-సూదన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు యేళ్లు గారి శ్రీనివాస్ రెడ్డి బండి మల్లేశం అచ్చినపల్లి శ్రీరాములు బద్యానాయక్ క్రీడా అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు ప్రారంభం



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని గాగిలాపూర్ గ్రామంలో గ్రామ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా స్థాయి క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మేక మల్లేశం, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగోని సురేష్ గౌడ్ ఏఎస్ఐ విజయ్ కుమార్ లు హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. క్రీడలతో పోటీ తత్వంతో పాటు స్నేహభావం అలవడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోయిని శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ మల్లేశం, బిజెపి మండల అధ్యక్షుడు మోకు ఉదయ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఇట్టబోయిన కనక చంద్రం, మండల నాయకులు సుంకోజు శ్రీశైలం, వివిధ పార్టీల నాయకులు యువకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.




బెజ్జంకి,సూర్యన్యూస్: వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించాలని స్థానిక యువత సామాజిక మాధ్యమంలో విజ్ఞప్తి చేయడంతో పలువురు దాతలు స్పందించి మానవత్వం చాటారు.మండల కేంద్రానికి అనుబంధ గ్రామమైన ఎల్లంపల్లికి చెందిన బోనగిరి మహేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో మేరుగైన చికిత్సకు కరీంనగర్ లో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.గాయపడిన మహేందర్ చికిత్సకు దాతలు ఆర్థిక సహాయం

## వైద్య చికిత్సకు పలువురి దాతల సహాయం

అందజేయాలని స్థానిక యువకులు సామాజిక మాద్యమాల ద్వారా చేసిన విజ్ఞప్తికి పలువురు దాతలు స్పందించి సుమారు రూ.50 వేల ఆర్థిక సహాయమందజేశారు.దాతలు అందజేసిన నగదును గురువారం ఆస్పత్రి అవరణం వద్ద బాధిత కుటుంబ సభ్యులకు అందజేసినట్టు పట్టణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బోనగిరి రాజ్ కుమార్ తెలిపారు. మాజీ సర్పంచ్ అధ్వర్యంలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బోనగిరి మహేందర్ మేరుగైన చికిత్సకు మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య అధ్వర్యంలో పలువురి దాతల నుండి ఆర్థిక సహాయం సేకరించారు. మానవత్వంతో దాతలు అందజేసిన సుమారు రూ.90 నగదును కరీంనగర్ లోని అపోలో ఆస్పత్రి వద్ద బాధితుని కుటుంబ సభ్యులకు మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య స్థానిక యువత సమక్షంలో అందజేశారు.మహేందర్ మేరుగైన చికిత్సకు ఆర్థిక సహాయమందజేసిన దాతలకు మాజీ సర్పంచ్ నర్సయ్య,బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.సంగెం రూపేష్, సంగెం మధు,కరాటే శ్రీను,బోనగిరి రూపేష్,లింగం,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల సతీష్ కుటుంబ సభ్యులను
### పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని ఎనగండ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్ల సతీష్ తండ్రి వడ్ల నారాయణ గత నెలలో మరణించిన విషయం తెలిసి గురువారం ఎనగండ్ల గ్రామానికి వెళ్లి వారి కుమారుడు సతీష్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్. మెదక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్. వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షులు ట్రెజరర్ మధుసూదన్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రవితేజ మన్నకిష్టయ్య భూపాల్ రెడ్డి. మాజీ సర్పంచ్ లక్ష్మి నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఎంపీని కలిసిన గజ్వేల్ నియోజకవర్గ పట్టణ, మండలాల అధ్యక్షులు



గజ్వేల్ మేజర్ న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నాయకులకు ఎంపీ రఘునందన్ రావు దిశా నిర్దేశం చేశారు.

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ పట్టణ, మండలాల బిజెపి నూతన అధ్యక్షులను ఇటీవల రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నూతన అధ్యక్షులు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావును గురువారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన అధ్యక్షులను శాలువాతో సత్కరించిన అనంతరం మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, భారతీ-య జనతా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ముందుకు సాగాలని నూతన అధ్యక్షులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, గజ్వేల్ మండల బిజెపి అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్, కూకునూర్ పల్లి మండల బిజెపి అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి, కోండపాక మండల బిజెపి అధ్యక్షులు నీల సత్యం ముదిరాజ్, తూఫ్రాన్ పట్టణ బిజెపి అధ్యక్షులు జానకిరామ్ గౌడ్, మనోహరాబాద్ మండల బిజెపి అధ్యక్షులు బక్క వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాగుకు యోగ్యం కాని భూముల సర్వే



రేగోడు మేజర్ న్యూస్ : సాగుకు యోగ్యం కాని భూముల సర్వేను నిర్వహిస్తున్నామని తహసీల్దార్ నరేష్ ఓ ప్రకటనలో గురువారం తెలిపారు.ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఆర్.ఇటిక్యాలలో ఫీల్డ్ వెరిఫికేషన్ చేయడం జరిగిందని అన్నారు. నాలుగు బృందాలుగా అధికారులు మండలంలోని ఆయా గ్రామాలలో రైతు భరోస కొరకు రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి సాగుకుయోగ్యం కాని భూముల వివరాలను సేకరిస్తున్నామని తహసీల్దార్ పేర్కొన్నారు. ఆయన వెంట గిర్ద వార్ ఫెరోజ్, ఏవో జావీద్, ఏఈవోలు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

కౌడిపల్లి మేజర్ న్యూస్: అక్క పెళ్లి కోసం చేసిన అప్పును ఎలా తీర్చాలని మనోవేదనకు గురై యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన కౌడిపల్లి లో గురువారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పల్లె బిక్షపతి కుమారుడు పల్లె కృష్ణ (23 ) సం వ్యవసాయం, సెంట్రింగ్ పని కి వెళ్ళేవాడు గత సంవత్సరం అక్క పెళ్లి కోసం తెలిసిన వారి దగ్గర, బంధువుల దగ్గర అప్పులు తెచ్చాడు. అప్పులు తిరిగి చెల్లించాలన్న ఉద్దేశంతో వ్యవసాయం చేయాలని మరికొంచెం అప్పులు వెచ్చించి పొలంలో బోరు వేయగా అది ఫెయిల్ కావడంతో కృష్ణ గత కొన్ని రోజులుగా మనోవేదనకు గురయ్యాడు. 3 లక్షల వరకు అప్పు కాక అప్పులు ఎలా తీర్చాలని బాధపడుతూ గురువారం ఉదయం కృష్ణ పొలం వద్దకు వెళ్లగా ఇంటికి రాకపోవడంతో ఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో వెతకగా కుకుట్లపల్లి రోడ్ అడవిలో చెట్టుకు మోటార్





సైకిల్ క్లచ్ వైర్ తో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి బిక్షపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు. అందరితో కలుపుగోలుగా ఉండే కృష్ణ చిన్న వయసులో అకాల మరణం చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి : ఈటల రాజేందర్

## రాంపల్లిలో రూ. 1.5 కోట్లతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన





మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ కీసర మేజర్ న్యూస్ (జనవరి, 16):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం రాంపల్లిలో రూ. 1.5 కోట్ల నిధులతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (అర్బన్ హెల్త్ సెంటర్) నిర్మాణానికి గురువారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోంది. అర్బన్ హెల్త్ సెంటర్లు, బస్తీ దవాఖానాలు, దయగ్నోస్టిక్ సెంటర్లు, ఆశా వర్కర్లకు నిధులు అందించి ప్రజారోగ్యం కోసం కట్టుబడి ఉంది అని తెలిపారు. ఆరోగ్య కేంద్రం పూర్తి ద్వారా రాంపల్లి ప్రజలకు ప్రయోజనం:ఆరోగ్య కేంద్రం నిర్మాణం పూర్తవడం ద్వారా నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి ప్రజల వైద్య అవసరాలు తీర్చబడతాయనీ, అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనులు వేగంగా పూర్తి కావాలని ప్రజలు కోరుతున్నారని ఈటల అన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేశ్ యాదవ్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఆరోగ్య శాఖ అధికారులు, వివిధ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు.రాంపల్లి ప్రాంతంలో ఈ ఆరోగ్య కేంద్రం ప్రారంభమైతే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# కీసర మండలంలో భూముల సర్వే పర్యవేక్షణ

★ జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశాలు ★ భూముల సర్వేలో ఆధునిక పద్ధతులు, సమగ్ర నివేదికలు: కీసర తహసీల్దారుకు దిశానిర్దేశం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/కీసర మేజర్ న్యూస్, మేజర్ న్యూస్ (జనవరి 16): కీసర మండలంలో భూముల సర్వే పర్యవేక్షణకు జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ కీలక ఆదేశాలు జారీ చేశారు. గురువారం రోజు క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహించి, వ్యవసాయానికి అనువైన భూములను గుర్తించి, సేకరించిన వివరాలను జాగ్రత్తగా డేటా ఎంట్రీ కోసం సిద్ధం చేయాలని తహసీల్దారుకు సూచించారు.

ముఖ్యాంశాలు:

1. జిపిఆర్ మ్యాప్ ఆధారంగా పరిశీలన: గ్రామాల వారీగా సర్వే నంబర్ల ఆధారంగా వ్యవసాయ, వ్యవసాయేతర భూముల గుర్తింపు.
2. నివేదికలు తయారీ: క్షేత్రస్థాయి తనిఖీల ఆధారంగా సమగ్ర నివేదిక సిద్ధం చేసి డేటా ఎంట్రీకి సమర్పణ.
3. సర్వేయర్ల సహకారం: లే అవుట్లు, నాలాలుగా మారిన భూములు, ఇండస్ట్రీలకు సంబంధించిన వివరాల సేకరణ. ఈ పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డితో కలెక్టర్ గౌతం చీర్యాల, గోధుమకుంట గ్రామాల సర్వే నంబర్ల పరిశీలన చేసి అవసరమైన సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, తహసీల్దారు అశోక్ కుమార్,మండల వ్యవసాయ అధికారిణి మాధవి లత,ఎఈఓ వందన, ఆర్ఐలు,సర్వేయర్, తహసీల్దారు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా కృషి చేయాలి

★ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

నవాబ్ పేట్ మేజర్ న్యూస్ (జనవరి 16): ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్యాధికారులను ఆదేశించారు.గురువారం నవాబ్ పేట్ మండల పర్యటనలో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో చేపడుతున్న పనులు, వట్టి మీనపల్లిలో ఇందిరమ్మ ఇండ్లు, పులుమామిడి పొలాల్లో రైతు భరోసా సర్వేలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ప్రసవాలు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిధులను కేటాయించడం జరుగుతుందని ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించేందుకు కూడా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపడుతున్న మరమ్మత్తులను వారం రోజుల లోపు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనులు చేపట్టే క్రమంలో నాణ్యత లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆసుపత్రిలో లైట్లు, ఫ్యాన్లు సరిపడే విధంగా అమర్చుకోవాలని ఆయన వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రి కిటికీలు, వెంటిలేటర్లకు దోమతెరల ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా భవనం పైన చెత్తాచెదారం తో పాటు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో 25 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధిపరిచేందుకు నిధులను కేటాయించడం జరిగిందని ఇందులో భాగంగానే నవాబ్ పెట్ ఆసుపత్రిని ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దాలని సూచించారు. జిల్లాలోని 25 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అన్ని వసతులతో అభివృద్ధి పరచి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోనీ ఆపరేషన్ థియేటర్, ఇన్ పేషంట్ వార్డులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం వట్టిమీనపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే , రైతు భరోసా సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా ను అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. కలెక్టర్ పర్యటనలో భాగంగా వట్టిమీనపల్లి అంగన్వాడి పూర్వ ప్రాథమిక పాఠశా లను సందర్శించి సామ్ మామ్ పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## ఇంటింటి సర్వేతో కొత్త రేషన్ కార్డుల జారీ



కొడంగల్, జనవరి 16 (మేజర్ న్యూస్): ఇంటింటి సర్వే ఆధారంగా కొత్త రేషన్ కార్డులను జారీ చేయడం జరుగుతుందని కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ తెలిపారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, మున్సిపల్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్ మండలంలో 1068, మున్సిపాలిటీలో 294 దరఖాస్తులు కొత్త రేషన్ కార్డుల కోసం అందినట్లు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.

## మేడ్చల్ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిగా నిలీష నియామకం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 16): మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిగా నిలీష నియమితులయ్యారు. వికారాబాద్ జిల్లాకు చెందిన ఫుడ్ సేఫ్టీ అధికారి జగన్నాథం ఇంతవరకు మేడ్చల్ జిల్లాకు ఇన్చార్జ్‌గా పనిచేశారు. నిలీష నియామకంతో మేడ్చల్ జిల్లాకు పూర్తి స్థాయి ఫుడ్ సేఫ్టీ అధికారి లభించినట్లైంది.ప్రస్తుత కాలంలో కల్తీ ఆహార పదార్థాల విస్తృత ప్రభావం నేపథ్యంలో ఈ నియామకానికి కీలకత పెరిగింది. అయితే, ప్రభుత్వ శిక్షణ పూర్త్యైన తర్వాతే నిలీష పూర్తిస్థాయి బాధ్యతలు చేపడతారని ఆమె తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 16): మజీద్ పూర్ గ్రామానికి చెందిన మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి బిక్షపతి గారి తల్లి తుంకి మల్లమ్మ (90) వయోభారంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న నూతనంగా ఏర్పాటైన స్ఫూర్తి అసోసియేషన్ సభ్యులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల కోసం రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తుంకి వెంకటేష్ (ఆర్టీసీ), జీడిమెట్ల మల్లేష్, తుంకి మల్లేష్ (పోలీస్), అంతాయిపల్లి నాగేష్, అన్ననీగల్ల మహిపాల్, తుంకి నరసింహ, తుంకి బాబు, తుంకి కుమారస్వామి, తుంకి కుమార్ (మాజీ ఉప సర్పంచ్), ఉద్దమరి వెంకటేష్, అంతాయిపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాల్లో రాణించాలి

★ సిపిఎల్ ప్రీమియర్ లీగ్ లో ఎస్.ఆర్.హెచ్ జట్టు ఘన విజయం

★ యువజన నాయకులు పాండు ముదిరాజ్



పూడూర్ మేజర్ న్యూస్ (జనవరి 16): యువత చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని యువజన నాయకులు పాండు ముదిరాజ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చింతలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సిపిఎల్ ప్రీమియర్ లీగ్ లో గెలుపొందిన చెట్లకు స్థానిక నాయకులతో కలిసి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు, శారీరక దారుఢ్యాం పెరుగుతుందని అన్నారు గ్రామీణ ప్రాంత యువకుల్లో దాగివున్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడానికే టోర్నమెంట్లో నిర్వహిస్తున్నామని అన్నారు. సిపిఎల్ ప్రీమియర్ లీగ్ లో గెలుపొందిన ఎస్ ఆర్ హెచ్ జటుకు మొదటి బహుమతి షీల్డ్ తో పాటు 10000/- నగదు అందజేశారు. రన్నర్ గా నిలిచిన డిసి జట్టుకు సీల్డ్ తో పాటు 5000/-నగదు అందజేశారు గ్రామీణ ప్రాంతాల్లో యువత క్రీడా రంగాల్లో రాణించి గ్రామానికి మండలానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నర్సింలు రవీందర్ రెడ్డి దుర్గాప్రసా ద్ ఆర్గనైజర్లు బాలరాజ్ ,గణేష్, అనిల్, ఇరు జట్ల కెప్టెన్ లు రాము, యాదయ్య యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# సాగులో ఉన్న భూములను గుర్తించేందుకు అధికారుల సర్వే



కొడంగల్, జనవరి 16 (మేజర్‌న్యూస్): రైతు భరోసా కోసం సాగులో ఉన్న భూములను గుర్తించేందుకు సర్వే ప్రారంభించినట్లు కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ తెలిపారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం కొడంగల్ పట్టణంలో సాగులో ఉన్న వ్యవసాయ భూములను గుర్తించేందుకు ఏడీఏ శంకర్‌రాథోడ్, ఏవో బీ.పూజ, ఏఈవో రాజు రాథోడ్‌తో కలిసి సర్వేను ప్రారంభించారు. సాగులో ఉన్న భూములకే రైతు భరోసా అందించాలనే ప్రభుత్వ నిర్ణయం మేరకు సర్వే నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ పథకాలపై ఫిర్యాదుల స్వీకరణకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

## ప్రజలు తమ సమస్యలపై టోల్ ఫ్రీ నెంబర్లు ఫిర్యాదు చేయవచ్చు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , నూతన ఆహార భద్రత కార్డుల మంజూరు లో సమస్యల ఫిర్యాదు కోసం సంగారెడ్డి కలెక్టరేట్లో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం జనవరి 26 నుండి చేపట్టనున్న నాలుగు ప్రతిష్టాత్మక పథకాల కు సంబంధించిన సర్వే పిర్యాదులు , అభ్యంతరాలకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 08455-272233 ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సులభంగా సేవలు అందించడానికి ఈ నెంబర్ ఏర్పాటు చేయబడిందని తెలిపారు . పిర్యాదుదారులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ నెంబర్కు ఫోన్ చేయడం ద్వారా తమ సమస్యలను తెలియజేయవచ్చు అన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ 08455-272233 ద్వారా ప్రజల సమస్యలకు వేగంగా పరిష్కారం పొందే అవకాశముందని కలెక్టర్ వివరించారు. టోల్ ఫ్రీ నెంబర్ వినియోగించుకొని ప్రజలు ప్రభుత్వ సేవలను సులభతరంగా పొందవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు.

# దామర్ గిద్ధలో రైతు భరోసా సమావేశం విజయవంతం

### సాగులోవున్న భూమికి రైతు భరోసా - వ్యవసాయ అధికారి సంతోష్ - రైతులందరికీ కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎంపీటీసీ పండరి నాథ్



నాగల్ గిద్ద మేజర్ న్యూస్.....నాగల్ గిద్ద మండల పరిధిలోని శెరి దామర్ గిద్ద గ్రామం తాజా మాజీ ఎంపీటీసీ పండరి నాథ్ ఆధ్వర్యంలో రైతులందరితోనూ రైతు భరోసా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయ అధికారి సంతోష్ విచ్చేసి సభలో మాట్లాడుతూ రైతుభరోసా కి సంబందించి ఫీల్డ్ వెరిఫికేషన్ చెయ్యడం జరిగింది.సాగుకి యోగ్యమైన ప్రతి భూమికి రైతుభరోసా వర్తిస్తుంది అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణపతి రావు పటేల్,రవీందర్ కత్తె,కాజామియా,తులేర్ వీరన్న,హన్మంతు రావు పటేల్, తులేర్ కసినాథ్,గైని నర్సింలు, మాజీ స్కూల్ చైర్మన్ రాజు,డీలర్ మల్లికార్జున్, తుర్పే చంద్రకాంత్,నాసిర్ మియా,కరింసాబ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి ఏసిఎఫ్ ఫౌండేషన్ చేయూత



గజ్వేల్ మేజర్ న్యూస్: ఇటీవల సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల పరిధి బంగ్లా వెంకటపూర్ గ్రామానికి చెందిన దర్శనం నాగమణి అనారోగ్యం బారిన పడి మృతి చెందడం జరిగింది. నాగమణి భర్త నరసింహులుకు మానసిక స్థితి బాగోలేక భార్య చనిపోయిన విషయం కూడా తెలియని వైనం. నిరుపేద కుటుంబం నాగమణి నరసింహులు దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. కుటుంబ బాధ్యతలు చూడాల్సిన నాగమణి మరణంతో ముగ్గురు చిన్నారులు అనాథలుగా మిగిలారు. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న ఏసీఎఫ్ ఫౌండేషన్ సభ్యులు పేద కుటుంబాన్ని సందర్శించి చిన్నారులను ఓదార్చారు. ఏ సి ఎఫ్ ఫౌండేషన్ తరుపున రూ.10 వేల నగదుతో పాటు, 50 కేజీల సన్నబియ్యం,18 రకాల నిత్యవసర సరుకులు చిన్నారులకు అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెండం వెంకటేష్, వెన్నెల స్వామి, మధుబాబు, ఎల్లం రాజు, చింతకింది స్వామి, బాబు, భిక్షపతి, సత్యనారాయణ, పోయిల రమేశ్, నరసింగరావు, దుబ్బాసి రమేశ్ లు పాల్గొన్నారు.

# సెల్ టవర్‌కి కౌలు రైతు హల్చల్



రామాయంపేట మేజర్ న్యూస్: నిజాంపేట మండల కేంద్రంలో చల్మెడ గ్రామానికి సెల్ టవర్ కి కౌలు రైతు హల్చల్ నిజాంపేట మండల కేంద్రంలో చల్మెడ గ్రామానికి చెందిన రైతు బొమ్మెన నారాయణ నిజాంపేటకు చెందిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,కి చెందిన ఐదు ఎకరాల పొలంను కౌలుకు చేస్తూ ఉండేవాడు అతనికి నాలుగు సంవత్సరాల నుండి పండించిన పంట డబ్బులు ఇవ్వడం లేదని గత నాలుగు రోజుల క్రితం రైతు నారాయణ, శ్రీనివాస్ రెడ్డి తో గొడవ పడగా శ్రీనివాస్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. రైతు నారాయణపై పోలీసులు కేసు నమోదు చేయడంతో రైతు నాకు న్యాయం చేయాలంటూ బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఎక్కి హల్చల్ చేశాడు. దీంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని రైతు నారాయణ కు న్యాయం చేస్తామని పోలీసులు నచ్చజెప్పడంతో రైతు నారాయణ సెల్ టవర్ దిగాడు. చెందిన రైతు బొమ్మెన నారాయణ నిజాంపేటకు చెందిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,కి చెందిన ఐదు ఎకరాల పొలంను కౌలుకు చేస్తూ ఉండేవాడు అతనికి నాలుగు సంవత్సరాల నుండి పండించిన పంట డబ్బులు ఇవ్వడం లేదని గత నాలుగు రోజుల క్రితం రైతు నారాయణ, శ్రీనివాస్ రెడ్డి తో గొడవ పడగా శ్రీనివాస్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. రైతు నారాయణపై పోలీసులు కేసు నమోదు చేయడంతో రైతు నాకు న్యాయం చేయాలంటా బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఎక్కి హల్చల్ చేశాడు. దీంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని రైతు నారాయణ కు న్యాయం చేస్తామని పోలీసులు నచ్చజెప్పడంతో రైతు నారాయణ సెల్ టవర్ దిగాడు.

# ఆశ్వత్త పత్రంపైన వేసిన బహ్మానందం చిత్రం అతనికి కలిసి బహుకరించిన లీఫ్ ఆర్టిస్ట్ శివ



నారాయణఖేడ్ మేజర్ న్యూస్: హైదరాబాద్ లోని హాస్య నటుడు బ్రహ్మానందం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఖేడ్ లీఫ్ ఆర్టిస్ట్ ఆశ్వత్త పత్రంపైన శివ వేసిన బహ్మానందం చిత్రం గురువారం బహుకరించడం జరిగింది . అనంతరం బ్రహ్మానందం మాట్లాడుతూ ఇటువంటి లీఫ్ పైన చిత్రాల వేయడం చాలా అరుదైన విషయమని, నా చిత్రానికి నాకు ఇవ్వడం చాలా ఆనందదాయకమని లీఫ్ ఆర్టిస్ట్ శివని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇందులో శివ కుమార్ వడ్ల పవన్, నవీన్, బాలు, దుర్గ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : ప్రభుత్వం ఈ నెల 26 నుండి నూతనంగా ప్రారంభించనున్న పథకాలపై ఎంపీడీఓ రఫీఖ్ ఉన్నీసా గ్రామకార్యదర్శులు, ఈజిఎస్ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రేషన్కార్డులు. ఇందిరమ్మ ఇళ్లు తదితర పథకాలపై గ్రామాల వారిగా ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ-సభలు నిర్వహించాలని. లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ విఠల్రెడ్డి, ఈజిఎస్ ఏపిఓ నవాజుద్దిన్ తదితరులున్నారు.

## దుబ్బాక కేజీ విబి పాఠశాలకు పక్క భవనము ఏర్పాటుకు

### సాంఘిక సంక్షేమ గురుకుల విద్య సంస్థల సొసైటీ కార్యదర్శి వి ఎస్ ఆలుగు వర్షిణి ని కలిసిన ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

దుబ్బాకఆర్సీ. సూర్య మేజర్ న్యూస్బీఇటీవల దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎస్సి ఎస్టీ రాష్ట్ర కమిషన్ చెర్మన్ బక్కి వెంకటయ్య లు దుబ్బాక కేజీవీబీ పాఠశాలను సందర్శించిన విషయం తెలిసిందే.. అదే విషయంగా ఎస్సి ఎస్టీ రాష్ట్ర కమిషన్ చెర్మన్ బక్కి వెంకటయ్య పక్క భవనం మంజూరుకు కోరకై తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల విద్య సంస్థల సొసైటీ కార్యదర్శి వి ఎస్ అలుగు వర్షిణి ని కోరగా త్వరలోనే పక్క భవనంకు నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్య సంస్థల సొసైటీ కార్యదర్శి వి ఎస్ ఆలగు వర్షిణి హామీనికి ఇచ్చినట్లు ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు.

## క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

## మెదక్ ఆర్డీవో రమాదేవి



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.. మెదక్ పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలకు అనుగుణంగా లబ్ధిదారుల ఎంపికకు కసరత్తును ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో జరుగుతోన్న సర్వే సరళిని పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలను గుర్తించాలని, భూములు, ఆదాయం, వంటి వివరాలను తప్పులు లేకుండా ఫార్మ్ లో నమోదు చేయాలని ఆదేశించారు.ఈ సర్వేలో భాగంగా విచారణలో తేలిన వివరాల ఆధారంగా అర్హుల జాబితాను రూపొందించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఆర్ ఐ లక్ష్మణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బావిలో శివమై లభ్యమైన బాలిక మృతదేవం

రాయికోడ్, సూర్య మేజర్ : న్యూస్ అదృశ్యమైన బాలిక బావిలో మృతి చెందిన సంఘటన సంగాపూర్ గ్రామములో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాయికోడ్ మండలం సంగాపూర్ గ్రామానికి చెందిన వైష్ణవి 11 అనే బాలిక వారం రోజుల నుంచి అదృశ్యం అయింది.దీంతో నాన్నమ్మ సమ్మమ్మా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.గురువారం సంగాపూర్ గ్రామములోని బావిలో బాలిక శవమై కనిపించడంతో గ్రామస్తులకు సమాచారం ఇచ్చారు.అనంతరం గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బావిలో నుంచి పోలీసులు శవాన్ని వెలికి తీసి వైష్ణవి గా గుర్తించారు.అక్కడనే పోలీసులు పంచనామా నిర్వహించారు.అనంతరం జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.పోస్ట్ మార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు.నాన్నమ్మ సమ్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని ఎస్సై నారాయణ తెలిపారు.